మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 29
పేజీలు : 3

శనివారం
16.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook






# ప్రపంచ నగరాలతో పోటీ

- సీఎం రేవంత్ రెడ్డి
- గోల్కొండ కోటపై జాతీయ జెండాఎగర వేత
- బీసీ బిల్లులను ఆమోదించాలని కేంద్రనికి విజ్ఞప్తి




**టీ మీడియా, ఆగస్టు 15, హైదరాబాద్ బ్యూరో** : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ను ఎగురవేశారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే నిర్ణయాలతో తెలంగాణను ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామన్న సీఎం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని పేర్కొన్నారు. 1947 ఆగస్టు 15న మాజీ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందని, దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం అని గుర్తు చేశారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, ఆనాడు పెద్దలు వేసిన పునాదులతోనే నేడు దేశం సుసంపన్నంగా ఉందని ఆకాంక్షించారు. పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్? రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు.

**రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారు**

గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టామని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని సగర్వంగా నిలబడ్డామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. విత్తనాలు వేసేనాటికే రైతుల ఖాతాల్లో రైతుభరోసా ఇచ్చామని, పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశామని తెలిపారు. రైతు పండించిన చివరిగింజ వరకు ధాన్యం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్న సీఎం ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారని తెలిపారు.

**కాళేశ్వరం నుంచి నీరు రాకపోయినా**

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించామని సగర్వంగా చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్, కోయిల్‌సాగర్‌తో వరి పండిస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు వారికి సొంతింటి కలను దూరం చేసిందని సీఎం రేవంత్? రెడ్డి దుయ్యబట్టారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు.

**బీసీ బిల్లులు ఆమోదించండి**

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందని, సామాజిక కుల, ఆర్థిక, రాజకీయ, విద్య సర్వేను ఒక యజ్ఞంలా చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సామాజిక సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేశామని, మార్చి 2న బిల్లులు తెచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు రేవంత్? రెడ్డి పేర్కొన్నారు.

**లక్ష కోట్లు వృథా చేశారు :** గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న రేవంత్? రెడ్డి, మన వాటా సాధించే వరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదని అన్నారు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరి నీళ్ల గురించి ఆలోచిస్తామని, నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసిందని దుయ్యబట్టారు. రూ.లక్ష కోట్లు వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవటం అనేది జరగదని తేల్చి చెప్పారు.

---

# రూ.లక్ష కోట్లతో కొత్త పథకం..



## మోదీ ఇండిపెండెన్స్ డే గిఫ్ట్..

**టీ మీడియా, ఆగస్టు 15,ఢిల్లీ బ్యూరో:** దేశ యువతకు ప్రధాని నరేంద్ర మోదీ గుడ్ న్యూస్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం ప్రారంభించారు. దీనికి ప్రధాన మంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు చెప్పారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన యువతకు రూ.15వేలు అందించనున్నట్లు తెలిపారు. యువత సరికొత్త ఆలోచనలతో ముందుకొస్తే అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అన్ని విషయాల్లో ఆత్మనిర్భర్ లక్ష్యమని మోదీ అన్నారు. దేశ ప్రజలకు దీపావళీ కానుక ఇస్తామని మోదీ తెలిపారు. ఈసారి డబుల్ దీపావళి అందిస్తామన్నారు. హైపవర్ కమిటీ ఏర్పాటు చేసి జీఎస్టీ సంస్కరణలు తీసుకొస్తామన్నారు. సామాన్యులకు ప్రయోజనం కలిగేలా..రోజువారీ వస్తువుల ధరలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. సంస్కరణల విషయంలో ప్రజలు తమకు మద్దతు పలకాలని మోదీ కోరారు. పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఉత్పత్తులను లక్షల కోట్లు పెట్టి కొనాల్సి వస్తోందని మోదీ అన్నారు. ఇంధనం విషయంలోనూ ఆత్మనిర్భర్ సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అది సాధ్యమైతే ఆ డబ్బు దేశాభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చన్నారు. బడ్జెట్‌లో అత్యధికంగా పెట్రోల్, డీజిల్ దిగుమతులకే ఖర్చు చేయాల్సి వస్తోందని చెప్పారు. ఆ ధనాన్ని చమురు దిగుమతుల కోసం విదేశాలకు చెల్లించాల్సి వస్తోందని.. సముద్ర మంథన్ ద్వారా సముద్రంలో చమురు నిక్షేపాలు వెలికితీస్తున్నట్లు చెప్పారు. ఫర్టిలైజర్ల విషయంలో విదేశాలపై ఆధారపడాల్సి వస్తోందని మోదీ అన్నారు. "ఫర్టిలైజర్ల వినియోగంతో భారత భూమాతను కూడా ఇబ్బందిపెడుతున్నాం. దేశంలో యువత, పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలుకుతున్నా. భూమికి నష్టం కలిగించకుండా ఫర్టిలైజర్లు తయారుచేద్దాం రండి" అని మోదీ పిలుపునిచ్చారు. మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నారని మోదీ అన్నారు. ఇన్నోవేటివ్ ఐడియాలతో వస్తే అండగా ఉంటానని అన్నారు. నిబంధనల వల్ల దేశాభివృద్ధి ఆగిపోకూడదని.. అవసరమైతే ప్రభుత్వ నిబంధనల్లో మార్పులు తీసుకొస్తామన్నారు. ప్రపంచ మార్కెట్‌కు నాణ్యమైన ఉత్పత్తులను అందించాలన్నారు. ధర తక్కువ.. నాణ్యత ఎక్కువ ఉండాలని సూచించారు. ఈ నినాదంతో ముందుకెళ్తే.. మనదే విజయమని స్పష్టం చేశారు.

**10 ట్రిలియన్ భారత్ కోసం..**

2047 నాటికి దేశాన్ని 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి, పాలనను ఆధునీకరించడానికి ఒక ప్రత్యేక సంస్కరణ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మోదీ ప్రకటించారు. సరిహద్దు ప్రాంతాల్లో జనాభా అసమతుల్యత దేశ భద్రతకు సవాలుగా మారుతోందని పేర్కొంటూ.. దీనిని పరిష్కరించడానికి ఒక 'హై-పవర్డ్ డెమోగ్రఫీ మిషన్'ను ప్రారంభించనున్నట్లు మోదీ ప్రకటించారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌లను, డిజిటల్ చెల్లింపుల కోసం యూపీఐను ఎలా అభివృద్ధి చేసుకున్నామో.. అలాగే జెట్ ఇంజిన్ల విషయంలోనూ స్వయం సమృద్ధి సాధించాలని, శాస్త్రవేత్తలు, యువత ఈ సవాల్‌ను స్వీకరించాలని మోదీ పిలుపునిచ్చారు.

# క్లౌడ్ బరస్ట్



## 60కి మృతుల సంఖ్య

- పెరుగుతున్న సంఖ్య
- పరిస్థితిపై ప్రధాని మోదీ ఆరా

**టీ మీడియా, ఆగస్టు 15,ఢిల్లీ బ్యూరో:** జమ్మూకశ్మీర్ కొండల్లో మేఘ విస్ఫోటం (క్లౌడ్ బరస్ట్) బీభత్సం సృష్టించిన ఘటనలో మృతుల సంఖ్య 60 మందికి చేరింది. 100 మందికిపైగా గాయపడ్డారు. ఈ మేరకు శ్రీనగర్?లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. మరోవైపు, ప్రస్తుత పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరాతీశారు.కిశ్త్వాడ్ జిల్లాలోని చశోతీ గ్రామంలో గురువారం మధ్యాహ్నం ఆకస్మిక వరదల సంభవించింది. మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులపై విరుచుకుపడింది. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పోగా, చాలామంది గల్లంతయ్యారు. చనిపోయిన వారిలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు. అయితే ఘటనాస్థలిలో సహాయక చర్యలు ఇంకా జరుగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్? బృందం చశోతీ గ్రామానికి ఇప్పటికే చేరుకుంది.అయితే చశోతీ గ్రామంలో పరిస్థితిపై మోదీ ఆరా తీశారు. అందుకుగాను ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్ట్?నెంట్ గవర్నర్? మనోజ్ సిన్హాతో మాట్లాడారు. అన్ని విధాలుగా కేంద్రప్రభుత్వం సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, చనిపోయిన వారిలో ఇప్పటి వరకు 21 మృతదేహాలను గుర్తించినట్లు జమ్మూకశ్మీర్ అధికారులు వెల్లడించారు.ఆకస్మిక వరద తర్వాత ప్రజలు, యాత్రికులకు సహాయం చేయడానికి చశోతీ గ్రామం నుంచి 15 కి.మీ దూరంలో ఉన్న పద్దర్‌లో కంట్రోల్ రూమ్-కమ్-హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు అధికారు. అందుకుగాను ఐదుగురు అధికా రులను విధుల్లో నియమిం చారు. విషాదం జరిగి నప్పటి నుంచి హెల్ప్ డెస్క్‌కు అనేక కాల్‌లు వచ్చాయని అధికారులు తెలిపారు. 67 మంది తప్పిపోయినట్లు వాళ్ల కుటుంబసభ్యులు తెలిపారని చెప్పారు.



**ఏం జరిగిందంటే?**

ఏటా జరిగే మచైల్ మాతా యాత్ర చశోతీ గ్రామం మీదుగా సాగుతుంది. వాహనాల్లో అక్కడికి వచ్చిన భక్తులు, 9,500 అడుగుల ఎత్తులో ఉన్న ఆలయానికి 8.5 కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్తారు. ఎప్పటిలాగే భారీగా భక్తులు గురువారం చశోతీకి చేరుకున్నారు. ఆ సమయంలో మధ్యాహ్నం 12, 1 గంటల మధ్య వరద ఒక్కసారిగా విరుచుకుపడింది.దీంతో సామూహిక వంటశాలతోపాటు సమీపంలోని దుకాణాలు, సెక్యూరిటీ అవుట్‌పోస్టు కొట్టుకుపోయాయి. బురద నీరు, సిల్ట్, శిథిలాలు కొండపై నుంచి వేగంగా కొట్టుకొచ్చాయి. క్షణాల్లో మొత్తం ధ్వంసమైంది. ఇళ్లు పేకమేడల్లా కొట్టుకుపోయాయి. పెద్ద బండరాళ్లు దిగువకు వచ్చి పడడంతో రోడ్లు మూసుకుపోయాయి. పెను విషాదం నేపథ్యంలో మచైల్ మాతా యాత్రను నిలిపేశారు. జులై 25న ప్రారంభమైన యాత్ర, సెప్టెంబరు 5న ముగియాల్సి ఉంది

# స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం

## - బస్సులో ప్రయాణించిన చంద్రబాబు, పవన్, లోకేశ్

**టీ మీడియా, ఆగస్టు 15,మంగళగిరి:** నియోజకవర్గం ఉండవల్లి గుహల వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 'స్త్రీ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, మంత్రి నారా లోకేశ్?లు పాల్గొన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టికెట్ జారీని సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్ ఇచ్చి వారితో కలిసి విజయవాడ పీఎన్‌బీఎస్ సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్?లు బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు.అడుగడుగునా మంగళహారతులతో మంగళగిరి మహిళలు ఘనస్వాగతం పలికారు. డీజే, తీన్ మార్ నృత్యాలతో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు జరిపి కార్యకర్తలు మాస్ జాతర చేశారు. ఉండవల్లి గుహలు, ఉండవల్లి సెంటర్, తాడేపల్లి ప్యాలెస్, తాడేపల్లి సెంటర్, కనకదుర్గ వారధి మీదుగా పీఎన్‌బీఎస్ సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్, లోకేశ్ బస్సు ప్రయాణం సాగింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్? బస్సు ప్రయాణ మార్గంలో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. బస్సు ప్రయాణించే ప్రయాణించే మార్గంలో మూడు పార్టీల జెండాలతో ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు.

ప్రతీ సెంటర్ లో 'థాంక్యూ సీఎం సర్' అంటూ మహిళల నినాదాలతో మంగళగిరి నియోజకవర్గం మార్మోగింది. మహిళలు తాడేపల్లి ప్యాలెస్ వద్దకు పెద్దఎత్తున చేరుకుని చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్?లు ప్రయాణించే బస్సుకు ఘన స్వాగతం పలికారు. తాడేపల్లి జగన్ నివాసం సమీపంలో చంద్రబాబు, నారా లోకేశ్?, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? చిత్రపటాలకు నేతలు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.అయిదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం: మహిళలు 5 రకాల బస్సుల్లో రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంది. ఆధార్, ఓటరు, రేషన్ కార్డు చూపించి బస్సులో ప్రయాణించొచ్చు. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా 2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందనుండగా, పథకం అమలు వల్ల ప్రభుత్వంపై ఏటా 1,942 కోట్ల భారం పడనుంది. ఉచిత బస్సు ప్రయాణాన్ని ట్రాన్స్‌జెండర్లకూ వర్తింపు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



# నిర్ణయాల్లో పారదర్శకత

## సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 15, హైదరాబాద్ బ్యూరో :** ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, పరిపాలనలో ట్రాన్స్‌పరెన్సీ ఉంటేనే అభివృద్ధి పరుగులు పెడుతుందని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. అనంతరం హైదరాబాద్?లో రియల్? ఎస్టేట్? రంగం గురించి మాట్లాడారు.

మిగతా 3లో..

# 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

## సీఎం చేతుల మీదుగా కార్యక్రమం

**టీ మీడియా, ఆగస్టు 15, హైదరాబాద్ బ్యూరో :** ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిర్మాణాలు పూర్తైన ఇళ్లలో ఈ నెలఖారులోగా లబ్ధిదారులకు ప్రవేశాలు చేసేలా గృహనిర్మాణ శాఖ సన్నాహాలు చేస్తోంది.

# దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు

- **శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్**



**టీ మీడియా,ఆగష్టు 15, రామగుండం ప్రతినిధి:**
స్వతంత్ర సమర యోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశాన్ని బ్రిటీష్ దాస్య శృంఖలాలను%శీ%డి విడిపించిన సమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు.అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా 257 స్వయం సహాయక సంఘాలకు రూ.13 కోట్ల 8 లక్షల 23 వేల రూపాయల బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ తరపున రామగుండం,ధనశ్రీ పట్టణ సమాఖ్యలలో భాగమైన అర్హులైన స్వశక్తి మహిళా సంఘ సభ్యురాళ్లకు ఋణ భీమాకు సంబందించి,రూ. 3 లక్షల 29 వేల 120 రూపాయల విలువైన చెక్కులను ఎం ఎల్ ఎ చేతుల మీదుగా పంపిణీ చేశారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.ఈ కార్యక్రమాల్లో మాజీ మేయర్లు బంగి అనిల్ కుమార్,జాలి రాజమణి,మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి,కొలిపాక సుజాత,ముస్తాఫా, పలువురు నాయకులు, రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,ఎ సి పి శ్రీహరి, అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు, ఆర్ ఓ ఆంజనేయులు,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,మెప్మా టి ఎం సి మౌనిక,నగర పాలక సంస్థ ఉద్యోగులు,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన స్వతంత్ర వేడులు

**టీ మీడియా, ఆగస్టు 15, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ మండలం,గాజులరామరం, చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు 79 వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మార్చ్ ఫాస్ట్ ,పిరమిడ్స్, మార్షల్ ఆర్ట్స్, చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ వేడుకలతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చిన్నారులు, తల్లితండ్రులు త్రివర్ణ పతాకాన్ని తమ భుజాలపైన మోస్తూ ఎంతో ఉత్సాహంగా మేర భారత మహాన్ అంటూ భారత మాత గొప్పతనాన్ని వాడ వాడ లలో చాటిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం పీఎంహెచ్వో డాక్టర్. సుకృత గమాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగనిరతిని కొనియాడారు.నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి గాంధీజీ కలలు కన్న స్వాతంత్ర్యాన్ని మనమందరం సరైన రీతిలో ఆస్వాదిస్తూ భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. మొబైల్ ఫోన్ లకు దూరం గా ఉంటూ టెక్నాలజీ ను సరైన రీతిలో ఉపయోగించుకోవాలని చిన్నారులకు హిత బోధ చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పున్నారెడ్డి, శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్య , ప్రధానోపాధ్యాయులు దాసరి గ్లోరీ విల్సన్, ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఔదార్యాన్ని చాటుకున్న అధ్యాపకులు

**టీ మీడియా,ఆగస్టు 15, ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను బోధిస్తున్న కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు ఏ.కురుమూర్తి సొంత ఖర్చులతో 20 మంది నిరుపేద విద్యార్థులకు పదివేల రూపాయల వ్యయం వెచ్చించి ఉచితంగా శుక్రవారం రోజు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కళాశాల అధ్యాపకులు సైదులు ఆధ్వర్యంలో ఖచ్చితంగా కళాశాల యూనిఫార్మ్ ను అందజేశారు. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఆంగ్ల పరీక్షలో 100 మార్కుల గాను 98 మార్కులు సాధించి ఆత్మకూరు మండలంలోని టాప్ వన్ గా నిలిచిన విద్యార్థి తస్నిన్ కు మరియు ఒకేషనల్ విద్యార్థికి నగదు బహుకరించారు. నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటూ ఎల్లప్పుడు విద్యార్థుల చదువుకు ఎల్లవేళ కృషి చేస్తున్న ఇంగ్లీష్ అధ్యాపకులు ఏ కురుమూర్తి నీ కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం

**టీ మీడియా ,ఆగస్టు 15, ఆత్మకూరు :**
స్వామి వివేకానంద చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం అమరచింత పట్టణంలో చత్రపతి శివాజీ ,స్వామి వివేకానంద ట్రై రస్తానందు స్వామి వివేకానంద చిత్రపటం దగ్గర 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద యూత్, చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు, హమాలీ యూనియన్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు అందరూ కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్డీ స్కాలర్ మంగ లావణ్య మరియు నాయకులు స్వామి వివేకానంద భరతమాత చిత్రపటాలకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు దేవర్ల సురేష్ స్వామి వివేకానంద చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం దేశ హితం కోసం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ విగ్రహానికి అదేవిధంగా జాతీయ నాయకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి భారత మాజీ ఉప ప్రధాని జాతీయ నాయకులు జగ్జీవన్ రావు విగ్రహానికి దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఉరితాడుని ముద్దాడిన భగత్ సింగ్ విగ్రహానికి జాతీయ జెండాలతో ర్యాలీగా వెళ్లి



పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యమ్. వినోద్ కుమార్, క్యామ భాస్కర్, రాజు, భరత్ ,రఘురామ్, వగ్గు పాండు, వంశీ, %వీ%. రాజేష్, అఖిల్, రవి వర్మ, సాయి, సందీప్, ఉదయ్, ఒగ్గు వెంకటేష్, బీమ్సేన్, స్వాగత్ నరసింహ ,తిరుమల నరసింహ, చంద్రమోహన్ ,తోకలి గణేష్, రాకేష్ శెట్టి , ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ హమాలి యూనియన్ నాయకులు రవి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,ఆగస్టు 15,రామగుండం ప్రతినిధి :**
గోదావరిఖని పట్టణ రజక సంఘం,ఆధ్వర్యంలో 79 స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న ధోబీగాట్ వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెంద్యాల మహేష్,6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగంపల్లి శ్రీనివాస్,పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోదావరిఖని రజక సంఘం ప్రధాన కార్యదర్శి మామిడి సతీష్, ఉపాధ్యక్షులు వెదిరే కొండయ్య,మహిళా అధ్యక్షురాలు ఇజ్జగిరి కొమరవ్వ, బస్తిపెద్దమనుషులుజన గాంసాయిలు, నడిగట్టుపోశం, గూడెంరామచందర్, శ్రీనివాస్,మొగులయ్య, లక్ష్మణ్,రాములు, రాజేశం, రమేష్, మామిడి వీరేశం, యూత్ నాయకులు జంగంపల్లి అశోక్,నడిగట్టు రాజు,మాచర్ల రవికాంత్, జంగంపల్లి బాబు,రజకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15,వేములవాడ :**
అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో గౌడ యువసేన ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను, గ్రామాంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తో కలిసి ఘనంగా జరిపారు. గౌడ యువ సేన అధ్యక్షుడు తాళ్లపెల్లి పర్శరాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు,, కార్యక్రమానంతరం విద్యార్థుల కు, స్థానికులకు మిఠాయి పంప్పిని చేశారు,ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,గౌడ యువసేన సభ్యులు, స్థానికులు,హాజరయ్యారు.



## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి చూపు సజీవం

### నేత్రదానం చేసిన కుటుంబం సభ్యులు

**టీ మీడియా,ఆగస్టు 15,రామగుండం ప్రతినిధి:**
ఆయన మరణించినా,చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరి దేహంలో ఆయన నేత్రాలు ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి.నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు.నేత్రదాత కుటుంబం,గోదావరిఖని లక్ష్మీ నగర్ కు చెందిన గజ్జెల్లి రాములు (90) అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు.మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతుని కుమారుడు, అడ్వకేట్ గజ్జెల్లి వెంకటేశ్వర్లు - చంద్రకళకు, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అవగాహన కల్పించారు.స్పందించిన వెంకటేశ్వర్లు తన అక్క, బావ ద్వారా కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ సతీష్ కుమార్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదానంచేయడానికి ముందుకువచ్చిన మృతునిభార్యయశోద, కుమారులు, కోడళ్ళు,మనమండ్లు,మనమరాళ్లు అంగీకారం తెలుపడంపట్ల సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,గౌరవ అధ్యక్షులుసానారామకృష్ణారెడ్డి, నూక రమేష్,కార్యదర్శి భీష్మాచారి, వాసు, వెల్ది కవిత,మగువ శశికళతానిపర్తి గోపాల్ రావు, ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, రాజేందర్, కజాంపురం రాజేందర్,తదితరులు అభినందించారు.రాములు మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.



## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,ఆగస్టు 15, ముదిగొండ**



మండలంలోని వెంకటాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపురం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు మందుగా గ్రామ పంచాయతీలో నిర్వహించగా గ్రామ పంచాయతీ సెక్రటరీ స్రవంతి జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. అనంతరం పాఠశాలలో హెచ్ఎం వెంకటేశ్వర్లు జండావిష్కరించారు. స్వాతంత్ర్య అమరుల చిత్రపటానికి నివాళి అర్పించారు. విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుడిపూడి బుచ్చిరామయ్య, కందుల బాలచందర్, శంకరయ్య, గంట వెంకటరావు, గంట కృష్ణ, కట్ల సత్యనారాయణ, కాంతారావు, మస్తాన్, గంట శ్రీను, బంక లక్ష్మయ్య, కరిష గోపయ్య, తోటమళ్ళ ఉదయ్, కటారి నాగరాజు, లక్మినర్సు, పీల్డ్ అసిస్టెంట్ నిర్మల, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వామి వారి సేవలో సినిమా డైరెక్టర్ శ్రీకాంత్

**టీ మీడియా, ఆగస్టు 15,వేములవాడ :**



దక్షిణ కాశీగా ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం దసరా సినిమా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేద పండితులు వారిని ఆశీర్వదించి వారికి ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ శేష వస్త్రం కప్పి ప్రసాదం అందజేశారు. మీడియాతో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ.. హీరో నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్నానని, అది పూర్తికాగానే మెగాస్టార్ చిరంజీవితో సినిమా ఉందన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సంవత్సరానికి రెండు సార్లు దర్శించుకుంటానని, స్వామి వారి ఆలయం అభివృద్ధి బాగా జరిగిందని, స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందని అన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయంలో వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15, మేడ్చల్:**



మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు ఈరోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జహంగీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగుతున్న సందర్భంగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పద్మారావు,తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, శంకర్ నాయక్, భరత్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, డైరెక్టర్లు అర్కల జీతయ్య, సర్గారి బీమ్, మోహన్ నాయక్, మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొర్వి రాము, సగ్గిడి శ్రీనివాస్, వార్డు ప్రెసిడెంట్లు సర్వర్, అమర్ సింగ్, మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగరి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్, యువ నాయకులు విష్ణు యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ జితేందర్‌కు మాతృవియోగం

**టీ మీడియా, ఆగస్టు 15,హైదరాబాద్ :**



రాష్ట్ర డీజీపీ జితేందర్‌కు మాతృవియోగం కలిగింది. జితేందర్ తల్లి కృష్ణ గోయల్(85) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కృష్ణ గోయల్.. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రేపు ఉదయం మహాప్రస్థానంలో డీజీపీ తల్లి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కృష్ణ గోయల్ మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సంతాపం ప్రకటించారు.



## పంద్రాగస్టు వేడుకలు

**టీ మీడియా,ఆగస్టు 15, ముదిగొండ**



79వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల సెయింట్ ఆన్స్ ఇంగ్లీస్ మీడియం స్కూల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్కూల్ ఎకౌంటెంట్ సిస్టర్ సునీత కుమారి జండా ఆవిష్కరించారు. 79వ స్వాతంత్ర్యం దినోత్సవ శుభాక్షాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య అమరుల చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి ఎంతోమంది సమరయోధులు వారి ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారి త్యాగాల వలన ఈ రోజు ఈ స్వాతంత్ర వేడుకలను మనం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని కొనియాడారు. అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులందరూ భావితరాలకి స్పూర్తిదాయకంగా నిలవాలని సమాజంలో మంచి కీర్తి ప్రతిష్టలతో ముందుకు సాగాలని దేశానికి, రాష్ట్రానికి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థినీ, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీ నాగాచారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమేష్, మాదవరావు, కుమారి, సమత, సంధ్యారాణి, హేన, దీపిక, మమత, లలిత, ఉదయశ్రీ, అభిల, లక్ష్మిబాయి, త్రివేణి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారం అవార్డులు అందజేత

**టీ మీడియా, ఆగస్టు 15, ఓదెల:**



పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అతిథి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు చేతుల మీదుగా ఉత్తమ సేవ కనపరిచిన పొత్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ దికొండ రమేష్ కు ఉత్తమ సేవ పురస్కార ప్రశంస పత్రాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు చేతుల మీదగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకల్లోమాజీ కౌన్సిలర్

**టీ మీడియా, ఆగస్టు 15 , మేడ్చల్:**



దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిలాపూర్ లోని సిద్ధి వినాయక కమిటీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి పాల్గొని మూడు రంగుల జెండాని ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు వీరితోపాటు రంజిత్ రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు అతిథులకు సిద్ధి వినాయక కమిటీ అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, బీరప్ప మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎ వి రమణ, మాధవాచారి, బాబు, జై సారధి, మన్యం,మూర్తి, రవి, విగ్నేష్, రవీంద్ర చారి, సాయి, రవి, రామాంజనేయులు, కొండల్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,ఆగస్టు 15చిన్నంబావి:**



79వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చిన్నంబావి మండలంలో వైభవంగా జరుపుకున్నారు. శుక్రవారం శుక్రవారం నాడు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపిటిఓ కార్యాలయంలో రామస్వామి, పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై జగన్మోహన్, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ బంగ్గరి నరసింహారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వాడ వాడలా మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు పార్టీలు, సంఘాల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ప్రధాన చౌరస్తాలో నృత్య ప్రదర్శనలతో పలువురుని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన ప్రభుత్వ శాఖల అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,ఆగస్టు 15, పెద్దపల్లి:**
ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని,ఈ అంశాన్ని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని,ఎట్టి పరిస్థితుల్లో యూరియాను ముందస్తుగా కొనుగోలు చేసే నిల్వ చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో యూరియా నిలువలు బాగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల పర్యటన సందర్భంగా రైతులకు తెలియజేయాలని, రైతులు భయభ్రాంతులకు గురై పెద్ద ఎత్తున బస్తాలు కొనకుండా రైతులను చైతన్య పర్చాలని అన్నారు.గ్రామాలలో ఒకే వ్యక్తి తరచుగా యూరియా కొనే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి యూరియా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో కొంతమంది ఎరువుల డీలర్లు వారి బంధుమిత్రులకు యూరియాను ఎక్కువ మొత్తంలో అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, యూరియా విక్రయాలలో అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్,మంథని వ్యవసాయ అధికారి బి.అంజని,ఏడీఏ కాంతారావు,మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,15 ఆగస్టు, రామగుండం ప్రతినిధి :**
79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎన్ టి పి ఎస్,పి టి ఎస్ లోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ జండా ఎగురవేసి,విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు.బ్రిటీష్ పాలన నుండి విముక్తి కై పోరాడిన దేశ నాయకులకు నివాళులు అర్పించారు.తరువాత మిఠాయి పంపిణీ చేశారు.విద్యార్థులు ఉపన్యాస%శీ%,డాన్స్ లతో అలరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి పాల్గొని ప్రసంగించారు.ఉపాధ్యాయులు అంజమ్మ,శ్రీదేవి, రాజేష్,అంగన్వాడీ టీచర్ సుజాత,తల్లిదండ్రులు తిరుపతి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పురస్కారం అందుకున్న ఎంపీడీఓ

**టీ మీడియా ,ఆగస్టు 15,ఎండపల్లి :**
79 తొమ్మిదవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో బాగంగా జగిత్యాల జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఎండపల్లి మండల ఎంపీడీఓ నరేష్ కుమార్ ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకున్నారు. ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం నరేష్ కుమార్ కు పలువురు అభినందనలు తెలియజేశారు .




## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15,చిన్నంబావి:**
మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ లింగస్వామి, ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, వాల్మీకి చౌరస్తా లో విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు, పాల్గొన్నారు.



## పాఠశాలకు కుర్చీలు బెంచీల వితరణ

**ఈ మీడియా, ఆగస్టు 15 ,చిన్నంబావి :**
మండల పరిధిలోని బెక్కెం గ్రామ ఉన్నత పాఠశాలకు శుక్రవారం 2004- 05 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలకుకుర్చీలు, బెంచీలను, వితరణగా అందజేశారు. అనంతరం పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాలకు రావడంచాలా సంతోషంగాఉందని, పాఠశాలఅభివృద్ధికిత మవంతుగాచేయుటనందిస్తామని ,గతంలో పాఠశాలల్లో పూర్వవిద్యార్థు, సమ్మేళనంలో పాఠశాలకు కొంతసామగ్రిని వితరణగా ఇవ్వాలని, నిర్ణయించుకున్నామని దానిలోభాగంగా ఇచ్చామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంపాఠశావిజయవర్ధినీ, సిబ్బంది , విద్యార్థులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ అయినా ప్రజాసేవలో...

**టీ మీడియా ,ఆగస్టు 15, ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో గల బిసి కాలనీ ఆరో వార్డు యందు నీటి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల మాజీ వార్డు సభ్యులైన గడ్డమీద శ్రీనివాస్ ముదిరాజ్ సొంత ఖర్చులతో గ్లాస్ ప్రేమ్ గోవర్ధన్ ఇంటి దగ్గర నుంచి మహిళా సంఘం మంజుల ఇంటి వరకు మరియు మాల శంకర్ ఇంటి వరకు పైప్ చేయించి, గడ్డమీద శ్రీనివాస్ సొంత ఖర్చుతో కాలనీ వాసులకు మంచినీరు సౌకర్యం కల్పించాడు. బీసీ కాలనీ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో సొంత నిధులతో వారు వార్డులు చాలా పనులు చేయించి అందరివాడు అనిపించుకున్నాడు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా

- ఉపాధ్యక్షులుగా రంగు శ్యామ్ సుందర్

**టీ మీడియా,15 ఆగస్టు, రామగుండం ప్రతినిధి:**




హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా రంగు శ్యామ్ సుందర్ నియామకం.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన రంగు శ్యామ్ సుందర్ నాలుగు సంవత్సరాల గా మానవ హక్కుల పరిరక్షణ కోసం, హక్కుల పురోగతి కోసం పాటుపడుతున్నరు.ఈ సందర్భంగా తన ని య ా వ ం కా ని కి సహకరించిన,జాతీయ ప్రధాన కార్యదర్శి చారేంద్ర,జాతీయ ఉపాధ్యక్షుడు భేతి తిరుమల్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తగ్దీర్,చాడ రవీంద్ర రెడ్డి కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

## సీఎం చేతుల మీదుగా కార్యక్రమం

**టీ మీడియా, ఆగస్టు 15, హైదరాబాద్ బ్యూరో :** ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిర్మాణాలు పూర్తైన ఇళ్లలో ఈ నెలఖారులోగా లబ్ధిదారులకు ప్రవేశాలు చేసేలా గృహనిర్మాణ శాఖ సన్నాహాలు చేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుకొండ మండలం బెండలపాడులో 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సరాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. అనంతరం మిగిలిన చోట్ల స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తయిన ఇళ్లను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

### పూర్తి చేయడానికి అధికారుల ప్రయత్నాలు

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 44 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 4వేల ఇళ్ల పనులు చివరి దశకు చేరుకున్నాయి. వీటిలో సాధ్యమైనన్ని ఇళ్లను నెలాఖరు లేగా పూర్తి చేసి ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్? మినహా మొత్తం 3.68 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో 3.13 లక్షల మంజూరు పత్రాలు జారీ చేశారు. వాటిలో 1.96 లక్షల గ్రౌండింగ్? అయ్యాయి. పునాది దశలో 85వేలు, గోడ దశలో 10వేలు ఉండగా 98,969 (26.85శాతం) ఇళ్లు పురోగతిలో ఉన్నాయి.లబ్ధిదారులు అన్ని విషయాలు తెలుసుకునేలా వెబ్?సైట్? : మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారులకు తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ముఖ్యంగా ఇళ్ల పురోగతి, బిల్లుల మంజూరుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్?లైన్?లో తెలుసుకునేలా వెబ్?సైట్?లో అప్?డేట్? చేయనున్నారు. అందుకు ఈ నెల 9వ తేదీ నుంచి పలు మార్పులు చేస్తూ వచ్చింది. దీని ప్రకారం లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ ఇళ్ల గురించి పూర్తి సమాచారాన్ని ఇంట్లోనే ఉండి తెలుసుకోవచ్చు. ఇంకా ఆ వివరాన్నీ తెలుగు, ఇంగ్లీష్?, హిందీ మాధ్యమాల్లో అందుబాటులో ఉంటాయి. దీంతో ఎవ్వరైనా సమాచారాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చు.




### బిల్లులు జమ కాకపోవడానికి పలు కారణాలు

పలు జిల్లాల్లో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఇప్పటివరకు మొదటి దశకు సంబంధించి బిల్లులు ఖాతాల్లో జమకాలేదు. దీంతో వారు అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఆందోళనకు గురవుతున్నారు. ఇందిరమ్మ ఇంటిని రద్దు చేశారా? సాంకేతిక కారణాలతో బిల్లులు నిలిచాయా? అన్న వివరాలు తెలియక అయోమయానికి గురవుతున్నారు. అప్పులు చేసిన ఇళ్లను ప్రారంభించిన వారు ఆవేదనకు గురవుతున్నారు. బిల్లులు రాక, ఇళ్లు పూర్తవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### అయితే లబ్ధిదారులు బ్యాంకు వివరాలు

తప్పుగా ఇవ్వడం, ఖాతాలు ఇన్?యాక్టివ్?గా ఉండడం వంటి తదితర కారణాలతో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అధికారులు గుర్తించారు. అందుకే ఇలాంటి విషయాలు లబ్ధిదారులు తెలుసుకోవడానికి వెబ్?సైట్?లో మార్పులు చేశారు. లబ్ధిదారులు తమ ఫోన్, ఆధార్, రేషన్ కార్డు, అప్లికేషన్ నంబర్లలో దేనితోనైనా లాగిన్ అయి వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో ఇంటి నిర్మాణ బిల్లులు ఎక్కడ పెండింగులో ఉంది? ఏ అధికారి పర్యవేక్షిస్తున్నారు? వంటి వివరాలు ఆన్‌లైన్‌లో సులువుగా తెలిసిపోతుంది. బిల్లు ఏ కారణంతో బిల్లు నిలిచిపోయిందన్న విషయాన్ని లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరగకుండా తాను ఉన్నచోటు నుంచే స్వయంగా తెలుసుకొని లోపాలను సరిదిద్దుకునే అవకాశం కూడా ఉంది.

# నిర్ణయాల్లో పారదర్శకత

## సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 15, హైదరాబాద్ బ్యూరో :** ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, పరిపాలనలో ట్రాన్స్‌పరెన్సీ ఉంటేనే అభివృద్ధి పరుగులు పెడుతుందని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. అనంతరం హైదరాబాద్?లో రియల్? ఎస్టేట్? రంగం గురించి మాట్లాడారు. శుక్రవారం నుంచి 3 రోజుల పాటు ఈ క్రెడాయ్ ప్రాపర్టీ షో జరగనుంది. ఇందులో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి.శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతోమంది పాత్ర ఉందన్న సీఎం రేవంత్? రెడ్డి పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని పణంగా పెట్టే ఎటువంటి నిర్ణయాలను కూడా ఈ ప్రభుత్వం తీసుకోదని స్పష్టం చేశారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనదేనని సీఎం హామీ ఇచ్చారు.ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి : సీఎం రేవంత్ రెడ్డి 'ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. పాలనలో పారదర్శకత ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుంది. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతోమంది పాత్ర ఉంది. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగింది. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది" -రేవంత్? రెడ్డి, సీఎం




నాది మధ్యతరగతి మనస్తత్వం
మంత్రులతో పాటు కలిసి దేశవిదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని ప్రశ్నించారు. తాను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తానని, ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన, ఉద్దేశం లేదని స్పష్టంగా చెప్పారు.

### మన దగ్గర ఒకే ఒక్క ఎయిర్‌పోర్ట్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చిందని, తాము పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో రైలును హైదరాబాద్‌లో విస్తరించడం కోసం ఎన్నో రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటివరకు ఒకే ఒక్క ఎయిర్‌పోర్ట్ ఉందని, పక్కనున్న మహారాష్ట్రలో మాత్రం 40 విమానాశ్రయాలున్నాయని అన్నారు. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదని, తాము కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు ఎయిర్‌పోర్ట్‌లు సాధించినట్లు చెప్పారు.

### స్థిరాస్తి రంగానికి ఎన్నో అనుకూలతలు

రీజనల్ రింగ్ రోడ్డు, రిజనల్ రింగ్ రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని, ఆర్ఆర్ఆర్, రింగ్‌రైలు వస్తే తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుందని సీఎం రేవంత్ తెలిపారు. సమాజానికి చేసిన మంచిని ఎవరూ తీసుకెళ్లలేరని, ఫ్యూచర్ సిటీని గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. వెయ్యేళ్లపాటు ప్రజలు చెప్పుకునేలా ఫ్యూచర్‌సిటీ, మెట్రో రైలు విస్తరణ ఉంటుందని వెల్లడించారు. ఇంగ్లీషు భాష రానంతమాత్రన విజ్ఞానం లేనట్లు కాదన్న ఆయన రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే అవగాహన, ఓపిక తనకు ఉన్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో వ్యాపారం, స్థిరాస్తి రంగానికి ఎన్నో అనుకూలతలు ఉన్నాయని గుర్తు చేశారు.

## ప్రభుత్వానికి శుభాకాంక్షలు

**టీ మీడియా, ఆగస్టు 15, పెబ్బేరు :**
పెబ్బేరు సింగిల్ విండో పదవీకాల%శీ% ముగిస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఆరు నెలలు పెంచినందుకు సింగిల్ విండో పదవీకాలం పొడిగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుమ్మల నాగేశ్వరరావుకు జిల్లెళ్ళ చిన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు వనపర్తి శాసనసభ్యులు తూడిమెగారెడ్డిని కలిసి డైరెక్టర్ గౌని కోదండరామ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటినమూనాను పరిశీలన

**టీ మీడియా, ఆగస్టు 15, పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ నందు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ నమూనా ఇంటిని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టి కార్యక్రమంలో ఎం పి డి ఓ రోజా రెడ్డి పెబ్బేర్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి దయాకర్ రెడ్డి రజాకా నరసింహ పెబ్బేరు పట్టణ మైనారిటీ అధ్యక్షులు జాంగిర్ ముస్తాక్ 10వ వార్డ్ యువ నాయకుడు కురుమూర్తి ముదిరాజ్ రంగం నరసింహ ఏ పి ఓ నరసింహారెడ్డి శ్రీనాథ్



## మార్కెట్ ప్రారంభోత్సవం

**టీ మీడియా, ఆగస్టు 15 ,పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీ సూపర్ మార్ట్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ ఇట్టి కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి వెంకటరమణ దయాకర్ రెడ్డి తోకల సత్యనారాయణ బునియాదిపూర్ నరేందర్ సర్వేష్, విజయవర్ధన్ గౌడ్ పెబ్బేరు పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు జాంగిర్ 10 వ వార్డ్ యువ నాయకుడు కురుమూర్తి ముదిరాజ్ మోహన్ గౌడ్ గుమ్మడం చంద్రశేఖర్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పంద్రాగస్టు వేడుకల్లోల బిఆర్ఎస్నాయకులు

**టీ మీడియా ,ఆగస్టు 15, పెబ్బేరు :**



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగాబిఆర్ఎస్ భవన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొని, అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ను కలిసిన పెబ్బేరు పట్టణ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులువి దిలీప్ కుమార్ రెడ్డి వనం రాములు యాదవ్ ,మాజీ వైస్ చైర్మన్ మేకల కర్రే స్వామి,చిన్న ఎల్లారెడ్డి ఎండి మజీద్ సొప్పరి బీచుపల్లి ఎద్దుల సాయి వేణు సాయి రెడ్డి శాంతన్న సహదేవుడు గోల్డ్ బాలస్వామి ధ్యారంగుల శ్రీను వసంత్ జహంగీర్ అఖిల్ రమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.